నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | ఆగస్టు 04, 2024 | www.navatelangana.com

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంను విజయవంతం చేయండి

నవతెలంగాణ-గండీడ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎంపీడీవో దేవన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి గండీడ్ మండలంలో 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1:00వరకు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, ప్రభుత్వ సిబ్బంది,గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాలుపంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రోగ్రాం ఆఫీసర్ గా మండల స్పెషల్ ఆఫీసర్ చత్రునాయక్, ఎంపీడీవో దేవన్న,పంచాయతీ ఆఫీసర్ నరేందర్ రెడ్డి,ఉమ్మడి తహసీల్దార్లు నాగలక్ష్మి,తిరుపతయ్య పాల్గొనున్నారు.

ఆల్ కలర్ బెల్ట్ ట్రోఫీ ఆవిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 3వ నేషనల్ కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ ఆల్ కలర్ బెల్ట్ కతా ట్రోఫీని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ , వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కోటకదిర వెంకటేశ్ మాట్లాడుతూ కరాటే చాంపియన్ షిప్ లో తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. టోర్నీలో కటా, కుమితే, టీమ్ కతా, వెపన్ కతా విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు.



రాష్ట్రస్థాయి టోర్నీలో విజేతగా నిలవాలి

- ఉత్సాహంగా టీసీఏ జిల్లా జట్ల ఎంపికలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో శనివారం టీసీఏ జిల్లా సీనియర్, అండర్-19 క్రికెట్ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రజనీకాంత్ రెడ్డి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీల్లో జిల్లా జట్లు మెరుగైన ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవాలని కోరారు. టి సి ఎ సౌత్ జోన్ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీకే. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సీనియర్, అండర్-19 క్రికెట్ జట్ల ఎంపికల్లో పాల్గొన్న వారికి వారంరోజులపాటు శిక్షణ అందజేసి మ్యాచ్ లు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని తుదిజట్లకు ఎంపిక చేస్తామని తెలిపారు. త్వరలో జరిగే టీసీఏ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి టోర్నీల్లో జిల్లా జట్లు చాంపియన్ గా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అనిల్, నరేష్, గోపినాథ్, ఫేరోజ్, దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్న బీమా పాలసీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత కార్మికులకు నేతన్న బీమా పాలసీల్లో చేరెందుకు కార్మికుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా చేనేత జౌళీ శాఖ సహసంచాలకులు డి. బాబు. ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లాలలో చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల నుండి భీమాపాలసీలో చేరెందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డి. బాబు అన్నారు. మీ ఆధార్ ప్రకారం 18 సంవత్సరాల నిండిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కొత్తగా చేరే కార్మికులు ప్రభుత్వ ఫారంలో అన్ని వివరాలు నమోదు చేసి ఈ నెల 9వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.గత సంవత్సరం చేరిన వారికి ఈ ఏడాది కూడా యధావిధిగా పాలసీలో కొనసాగుతారని ఈ ఏడాది చేరే వారు 2025 చివరినాటి వరకు ఈ పాలసీలో ఉంటారని తెలిపారు.

5 రోజులుగా స్వచ్ఛధనం- పచ్చదనం

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో 5 రోజులపాటు స్వచ్ఛ ధనం పచ్చదనంలో కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. శనివారం జిల్లా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిలర్లకు అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పురపాలక సంఘం లో యాక్షన్ ప్లాన్ ప్రకారం స్వచ్ఛందనము - పచ్చందనమ నిర్వహించాలని తెలిపారు. 05.08.2024 నుండి 09.08.2024 వరకు జరగబోయే కార్యాచరణ ప్రకారం పనులు జరగాలని వారు సూచించారు. వార్డు కౌన్సిల్ సభ్యులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డులో కౌన్సిలర్లతోపాటు సీనియర్ సిటిజనులను శ్రమదానంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.వన మహోత్సవం సందర్భంగా అన్ని కాలనీలలో చిన్నపిల్లల చేత మొక్కలు నాటించి, వాటికి పేర్లు పెట్టి, సంరక్షించే బాధ్యత తీసుకునే విధంగా చైతన్యం చేయాలని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ కార్యక్రమానికి మునిసిపల్ పట్టణంలో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,భూత్పూర్ మున్సిపల్ కమీషనర్ సురేందర్‌రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ కమీషనర్ నర్సయ్య మూడు మున్సిపాలిటీల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నేరస్థులకు భయాన్ని కలిగించాలి: ఎస్పీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కోర్టులో నేరాలు చేసిన వారికి శిక్షలు పడుతుంటే కొత్తగా నేరం చేసే వారికి భయం కలిగించే విధంగా కోర్టు చేసే సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. శనివారం జిల్లా పోలిసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు ప్రభుత్వా న్యాయవాదులు కోర్టు డ్యూటీ చేసే పోలీసు వారితో సమీక్ష మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు న్యాయవాదులు, సిఐలు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు., నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని పేరొకొన్నారు, నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక మరియు వైద్య అధారాలను సేకరించి వాటి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుందన్నారు. తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ప్రభుత్వా న్యాయవాది జనార్ధన్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు అమృతం

నవ తెలంగాణ- మిడ్జిల్



తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటివని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడీ టీచర్ రాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం మండలం లోని మసిగుండ్లపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లి గర్భంతో ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నీలమ్మ, ఆశ వర్కర్ యాదమ్మ, అంగన్వాడి సిబ్బంది లావణ్య గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలు ఎలా?

- వరదలు వస్తే... ఆగుతున్న రాకపోకలు
- పెద్దవాగు మొదలుకొని గుర్రం గడ్డ వరకూ..
- పదేళ్లుగా పనులు పూర్తి చేస్తామంటూ వాగ్దానాలు
- అసౌకర్యంలో ప్రజలు

వర్షాకాలం వచ్చిందంటే చాలు లోతట్టు ప్రాంతవాసులు, గ్రామీణ ప్రజలు పడరాని పాట్లు పడుతారు. వర్షాకాలం ముగిసే వరకు కొన్ని గ్రామాలు రాకపోకలు ఆగిపోతాయి అంటే అతిశయోక్తి కాదు. ఏళ్ల తరబడి ఎదురుకుంటున్న ఈ సమస్యను పరిష్కారం చేయాలని అధికారులు, నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దవాగులో రామగిరి దగ్గర గద్వాల జిల్లా గుర్రం గడ్డ గ్రామ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. జిల్లాలో అసంపూర్ణంగా మిగిలి ఉన్న బ్రిడ్జీలు, వంతెనలు పూర్తి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గద్వాల జిల్లా గుర్రం గడ్డ గ్రామం కృష్ణానది సమీపంలో ఉంది. ఈ గ్రామానికి ఇప్పటికే నీరు చుట్టు ముట్టింది. ఈ గ్రామం నుంచి నెలల తరబడి బయటకు వెల్లడానికి వీల్లేదు. నాటు పడవలు, బోట్ల ద్వారా వెల్లాల్సి ఉంది. నాటు బోట్ల ద్వారా ప్రయాణం ప్రమాదంతో కూడుకున్నదని గ్రామస్తులు ఇంటికే పరిమితం అవుతారు. 2500 జనాభా కల్గిన ఈ గ్రామంలో గర్బిణీలు, బాలింతలు, రోగ గ్రస్తులు ఆస్పత్రికి వెల్లే పరిస్థితులు లేవు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో బ్రిడ్జీ నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటలుగా మిగిలినాయి. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో ప్రవహిస్తున్న దుందుబీ నది పెద్దవాగుపై అనేక చోట్ల బ్రిడ్జీలు నిర్మాంచాల్సింది. ఆవంచ,ఆవులోనిబాయి, రఘుపతి పేట దగ్గర బ్రిడ్జీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఎన్నికలకు ముందు రామగిరి దగ్గర బ్రిడ్జీ కోసం స్థల పరిశీలన చేశారు. మాజీ ఎంపీ రాములు ఇక్కడ భూమి పూజ సైతం చేశారు. అయినా పని ముందుకు జరగడం లేదు. ఇక్కడ బ్రిడ్జీ నిర్మాణం లేక గుండూరు, లింగసానిపల్లి, గౌరారం, నడిగడ్డ, పర్వతాపూర్, మామిళ్లపల్లి తెలకపల్లితో పాటు అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పుడతున్నారు. ముఖ్యంగా బ్రిడ్జీ లేక పోవడం వల్ల హైదరాబాద్ వెళ్లే బస్సులు సైతం ఆగిపోతాయి. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జీని వెంటనే నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సోమశిల సిద్దేశ్వరం బిడ్రీ నిర్మాణం ఆగిపోయింది. ఈ బ్రిడ్జీ నిర్మాణం అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కార్నకట ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతోంది. గత రెండేళ్ల క్రితం నిధులు వస్తే.. ఇంకా పనులు మొదలు కాలేదు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం బ్రిడ్జీలను ఏర్పాటు చేసి అసౌకర్యాలను తీర్చాలని కోరుతున్నారు. ఇక కొల్లాపూర్, నారాయణపేట,వనపర్తి జిల్లాల్లో అనేక చోట్ల బ్రిడ్జీలఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గుర్రం గడ్డ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలి



గుర్రగడ్డ గ్రామానికి బ్రిడ్జీ లేక గ్రామ ప్రజలు అనేకు ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణీలు అనారోగానికి గురి అయినా ఆస్పత్రికి వెల్లే పరిస్థితులు లేవు. వంట సామాగ్రి సైతం దొరకడం లేదు. రహదారి లేదన్న కారణంతో ఈగ్రామ యువతీ యువకులకు పెళ్లీలు సైతం కావడం లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గుర్రగడ్డ బ్రిడ్జీ నిర్మాణం చేసి అసౌకర్యాన్ని తొలగించాలి. లేనిచో ఉద్యమాన్ని చేయాల్సి వస్తోంది.

వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, జోగులాంబ గద్వాల

అమెరికా ఆగడాలను ఆపాలి

- అగ్రరాజ్యం అమెరికాపై ప్రపంచ దేశాలు తిగరబడాలి
- సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ, రాములు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ దేశాలలో అశాంతిని రెచ్చగొడుతూ... యుద్ధ సమాగ్రిని సమకూర్చి పలు దేశాల మధ్య యుద్ధానికి కారణమవుతున్న అమెరికా ఆగడాలను ఆపాలని, ప్రపంచ శాంతి నెలకొల్పాలని సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ, రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా దగ్గర పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడలును నిరసిస్తూ... నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమెరికా వత్తడి సహకారం వల్లనే పాలస్తీనలోని గాజాపై విచ్చలవిడి దాడులు చేసి ఆదేశ ప్రజలను 40 వేల మందికి పైగా పాలస్తీనీయులను పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడో ఒక దగ్గర యుద్ధం జరగకపోతే అమెరికా దగ్గర ఉన్న ఆయుదాలు ఎవరూ కొనుగోలు చేయకపోతే అమెరికా ఆర్థిక పరిస్థితులు తలకిందులు అవుతాయనిన్నారు. అందుకే ప్రపచంలో ఎక్కడో ఒక దగ్గర యుద్ధం జరిగేలా చేస్తు... దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకుంటుందని ఆయన విమర్శలు చేశారు. పాలస్తీనాపై దాడులకు అమెరికానే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. అగ్రరాజ్యంగ చెప్పుకుంటున్న అమెరికా..బలహీన దేశాలకు సహాయ సహకారాలు అందించాల్సింది పోయి ఇరు దేశాల మధ్య యుద్ధానికి కారణం కావడం ఆదేశ యుద్ధ కాంక్షకు నిదర్శనం అన్నారు. అమెరికా మొదటి నుండి ప్రపంచ దేశాల మధ్య యుద్ధానికి కారణమువుతూ.. యుద్ధకూటములను ఏర్పాటు చేసి అశాంతిని సృష్టిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఇజ్రాయిల్ చేసే యుద్ధాన్ని నిలువరించేలా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి ముందుకు వచ్చి పాలస్తీనా ప్రజలను కాపాడాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు రాజ్‌కుమార్, సామాజిక ఉద్యమ నాయకులు మల్లెల మాణిక్యంరాజు, విద్యార్థులు ప్రశాంత్, ఈశ్వర్,సురేష్, నందు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ధరణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.సి.ఎల్. నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్ లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో, తహశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్ రావు, ఆర్డీవో నవీన్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి: ఎస్‌ఎఫ్‌ఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని న్యూటౌన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న శాంతినికేతన్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఒకేషనల్ విద్యాశాఖ కార్యలయం ముందు శనివారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, అఫిలేషన్,ఎన్‌ఓసి అనుమతులు లేకుండా విద్యార్థులకు మాయమాటలు చెప్పి గత సంవత్సరం అడ్మిషన్ చేసుకున్నారన్నారు. విద్యార్థులు వాస్తవం తెలుసుకొని సెకండియర్ వేరే కళాశాలకు వెళుతున్న విద్యార్థులకు టీసీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు సరైన బోధన అందక తినడానికి మెస్ సరిగ్గా లేక పడుకోవడానికి హాస్టల్ సరిగా లేనందు వలన విద్యార్థులు వేరే కళాశాలకు వెళ్తున్నారని తెలిపారు. అదేవిధంగా కళాశాల యజమాన్యం విద్యార్థులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని పెర్కొన్నారు. ఆకళాశాల విద్యార్థులకు టీసీ లు ఇవ్వాలన్నారు. జిల్లా ఒకేషనల్ విద్యాశాఖ అధికారికి చెప్పిన శాంతినికేతన్ కళాశాల యజమాన్యం పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఏఈఓకి వినతిపత్రం ఇచ్చారు. స్పందిస్తూ రెండు రోజుల్లో టీసీలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించాలని అన్నారు రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు.నందు,ఈశ్వర్,నాయకులు ప్రవీణ్ శివ, శ్రీశాంత్, మణికంఠ పాల్గొన్నారు.

జిల్లాలో కొత్త జూనియర్ కళాశాల భవనం నిర్మించాలి: బీఎస్ఎఫ్



నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కొత్త జూనియర్ కళాశాల భవనం ఏర్పాటు చేయాలని బహుజన విద్యార్థి సమాఖ్య (బిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గత 30 సంవత్సరాల కిందట నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, ప్రభుత్వం వెంటనే కొత్త జూనియర్ కళాశాల భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొన్ని తరగతి గదుల పైకప్పు సిమెంటు రేకులతో నిర్మించబడి ఉందన్నారు. కొన్ని తరగతి గదుల పైకప్పులు రంధ్రాలు పడి ఉన్నాయని, వర్షం కురిస్తే విద్యార్థులు చదువుకోడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ జూనియర్ కళాశాలలో చాలామంది బడుగు బలహీన వర్గాల, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కొంతమంది విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలకు ఫీజులు చెల్లించలేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి నూతన జూనియర్ కళాశాల భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, మధు, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటన పై జీర్ణించుకోలేని బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

మహబూబ్ నగర్ : తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని పోరాటంలో ముందు ఉండి రాష్ట్రాన్ని సాధించి బీఆర్ఎస్ చేతిలో పెడితే 10 సంవత్సరాల్లో ప్రతి పరీక్ష లీకేజీ చేసి నిరుద్యోగులకు అన్యాయం చేసింది బి.ఆర్.ఎస్ పాలకులే అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 2014 నుండి ప్రతి ఉద్యమంలో విద్యార్థులు నిరుద్యోగులే ముందుండి పాల్గొన్న విషయాలను వారి గుర్తు చేశారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడమే కాకుండా పదవ తరగతి నుండి ప్రతి పోటీ పరీక్షలు కూడా కొందరి స్వార్థం కోసం లీకేజీలు చేసి విద్యార్థులకు యువకులకు అన్యాయం చేయలేదా అని వారి ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లక్ష ఉద్యోగాలు ప్రకటించి ఆయన పాలనలో ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదని వారు ఆరోపించారు.ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 34 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు, కొత్తగా 11 వేల తో డిఎస్సి పరీక్షలు నిర్వహిస్తున్నామని, 563 గ్రూపు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

సుప్రీంకోర్టు తీర్పు అమలుపై సంబరాలు



మహబూబ్ నగర్ : ఎస్సీ వర్గీకరణ వల్ల మాదిగ , మాదిగ ఉప కులాల కు ఎంతో మేలు జరుగుతుందని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మెరుగైన అవ కాశాలు లభిస్తాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్సీ సెల్ మారుగళ్ల సాయి బాబా అన్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సాయిబాబా ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చడంతో పాటు సీట్లు పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .సాయిబాబా మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా మాదిగ హక్కుల కొరకు,ఏబిసిడి వర్గీకరణకు పోరాడుతూ క్షేత్రస్థాయిలో ఈ ఉద్యమాన్ని బ్రతికించిన ప్రతి ఒక్క ఉద్యమ కారునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పోరాటంలో గతంలో నేను ఒక మాదిగ బిడ్డగా మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలని పోరాటం చేయడం గర్వంగా ఉందన్నారు .విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పాలమూరు మట్టిబిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకోస్తామని సీఎం చెప్పడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, శంకర్ , యాదయ్య , మల్లేష్, యాదయ్య , కేశవులు , మల్లికార్జున, నరసింహులు, వెంకటేష్, ప్రేమ్ చందు,కావలిరాములు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం..!

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక తీర్పని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ పేర్కొ న్నారు. మాదిగ - మాదిగ ఉప కులాల 60 సంవత్సరాల కల నెరవేరిందని, ఏబీసీడీ వర్గీకరణతో మాదిగలకే కాకుండా ఉప కులాలందరికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గత 31సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి తెర పడినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో శాసన సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వనికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. దుష్ట శక్తుల కుట్రలను తలదన్నే రీతిలో భారతదేశ సర్వో న్యాయ స్థానం తమ తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పించిందన్నారు. గతంలో తాను కూడా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ఎన్నో పోరాటాలు చేసామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక తీర్పులో ప్రధాన భూమిక పోషించిన మందకృష్ణ మాదిగ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వనపర్తి
ఆదివారం | ఆగస్టు 4, 2024 | www.navatelangana.com

ప్రజా సమస్యలను పరిష్కరించాలి: సీపీఎం నాయకులు



నవతెలంగాణ-అమరచింత

అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు బి.వెంకటేష్ మాట్లాడుతూ కొంకనివానిపల్లెలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి దోమల బెడద అధికమై గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మురుగు కాలువలను సరిచేసి దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ ఎదుట ఉన్న ఐమాస్ట్ లైట్లను మరమ్మతు చేయాలని, గ్రామంలో యువత కోసం ప్రభుత్వ భూమిలో గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, బస్‌స్టాప్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి డి. మహేష్, డీవైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు తరుణ్, హరీష్, రైతు సంఘం మండల నాయకులు అంజిరెడ్డి, శివ, సతీష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సరళాసాగర్‌కు మంత్రులు, ఎమ్మెల్యేల రాక

నవతెలంగాణ-మదనాపురం



మదనాపురం మండలంలోని సరళాసాగర్‌కు ఆదివారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సరళసాగర్ ప్రాజెక్ట్‌ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు సరళసాగర్ ప్రాజెక్ట్ సందర్శనకు వస్తున్నారన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసే సభలో వారు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అదిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

• వీసీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, అధికారులు

నవతెలంగాణ-వనపర్తి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై శనివారం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ దానకిషోర్, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో131, 135, 138 ద్వారా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు స్వీకరించిందన్నారు. దాదాపు 3 సంవత్సరాల నుంచి దరఖాస్తు దారులు క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు క్రమబద్ధీకరించేందుకు మార్గ నిర్దేశాలు జారీ చేసి కలెక్టర్లకు అధికారాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ప్రభుత్వ భూమి అక్రమాదారులకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని న్యాయబద్ధంగా ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించాలని కలెక్టర్‌కు సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 26-8-2020 వంకు వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించేందుకు ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 స్థాయిలు ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్లు తమ విస్తృత అధికారాలను ఉపయోగించి అవసరం అయితే తాత్కాలిక సిబ్బందిని నియమించుకుని మార్చి, 2025 లోగా అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో అనధికారలే-ఔట్లలో ఏర్పాటు చేసిన ప్లాట్లు, వచ్చిన దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా విభజించుకొని ప్లాట్ దగ్గర వెళ్లి జియో ట్యాగ్ చేసి అనుమతి ఇవ్వడానికి ఉన్న ఆస్కారాలు, రిజెక్ట్ చేయడాన్ని గల కారణాలులతో నివేదిక తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: కలెక్టర్

ధరణికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి తన లాగిన్‌కు పంపించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం ధరణి దరఖాస్తుల పెండింగ్‌పై ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏఓ భానుప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్ నాగరాజు విజయ దంపతుల కూతురు కృత్తిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

• ఆత్మకూరు సీఐ శివకుమార్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఇటీవల ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త చట్టాలపై కనీస అవగాహన ఎంతైనా అవసరమని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అన్నారు. శనివారం ఆయన నవ తెలంగాణతో కొత్త చట్టాల గురించి వివరించారు. కొత్త చట్టాలు 2024 జూలై 1 నుంచి అమలులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860 ఇప్పుడు భారతీయ న్యాయ సంహితగా మార్పు చేయబడిందని, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్-1973 ఇప్పుడు భారతీయ నాగరిక్ సురక్షా,భారత సాక్ష్య చట్టం1872 ఇప్పుడు భారతీయ సాక్ష్య అధినియ, బాధితులకు ప్రభావంతమైన సహాయం, అందించడం, నేరాన్ని సులభంగా నివేదించడం,నిర్దిష్ట కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి కావటం, నిర్దిష్ట కాల వ్యవధిలో విచారణ పూర్తి చేయటం,అందుబాటు, పారదర్శకత, త్వరగా న్యాయం చేయడం,ఎక్కడనుంచైనా ఫిర్యాదు సమర్పించే అవకాశం,మీ ఫిర్యాదు/కేసుపై పురోగతి పొందడం,నిర్దిష్ట కాల వ్యవధిలో ఫిర్యాదు/కేసు పూర్తి కావటం,విచారణ పురోగతి ఫిర్యాదుదారుడికి 90 రోజులలోపు తెలియజేయ పరచడం,మహిళలపై సాగే నేరాలతో పోరాటం, అనగా పెళ్లి పేరుతో మోసపూరితమైన వాగ్దానం ఉండదు, బాధిత మహిళకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం, బాధిత మహిళ గురించిన వ్యక్తిగత సమాచారం వెల్లడించకుండా ఉండడం, ఆన్లైన్లో వాంగ్మూలం నమోదు చేయడం, నేర సమాచారాన్ని ఎక్కడ నుంచయినా నివేదించటం,సాక్షి కి భద్రత కలిపించే పథకం2024 జూలై 1 నుంచి వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, 33 రకాల వివిధ నేరాలకు పెరిగిన కఠిన శిక్షలు, కొన్ని కేసులలో శిక్షలుగా సామాజిక సేవలు, 83 రకాల వివిధ నేరాలకు పెరిగిన జరిమానాలు విధించడం,23 రకాల వివిధ నేరాలకు తప్పనిసరి కనీస శిక్షలు వేయడం లాంటివి జరుగుతాయని సీఐ వివరించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన తెలుగు గోపయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్వతాలు ,ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే మెఘా రెడ్డి కి తెలుపగా శనివారం బాధిత కుటుంబానికి సానుభుతి తెలిపి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కోడి గుంటి రామ చందర్ ,చినిగళ్ళ భాస్కర్ రెడ్డి, కిల్లె బీరయ్య , తదితరులు పాల్గొన్నారు

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలి

• యుద్ధాలతో అమాయక ప్రజలు బలి
• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్
• వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఎం నాయకుల నిరసన



వనపర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయెల్ కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులను తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తీనా భూభాగంపై ఇజ్రాయెల్ దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వతంత్ర పాలస్తీనా కోసం చర్యలు చేపట్టాలని, అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారిందని, పాలస్తీనాపై దాడులను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి నాలుగు సార్లు తీర్మానం చేసినా ఇజ్రాయిల్ పట్టించుకోలేదన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేసిందని అన్నారు. ఆయుధాలను అమ్ముకునేందుకు అమెరికా ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్నదన్నారు. ఇజ్రాయెల్‌కు ఎలాంటి సహకారం అందించొద్దంటూ అమెరికా సహా అన్ని దేశాల్లోని విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇది పాలస్తీనా మీద జరుగుతున్న దాడి కాదనీ, మానవాళి మీద, ప్రపంచ శాంతి మీద జరుగుతున్న దాడి అని అన్నారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేసి పరోక్షంగా ఆ యుద్ధంలో భాగస్వామిగా మారిందని విమర్శించారు. ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా అండగా ఉండాలనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య, పరమేశ్వర చారి, మదన్, గట్టయ్య, సాయిలీల, ఉమా ఎం.ఆది, మధు, భరత్, నందిమల్ల రాములు, మద్దిలేటి, బీసన్న, రత్నయ్య, బాలస్వామి, రాబట్టు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-అమరచింత



విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాఠశాలల సమయానికి బస్సులు నడపాలంటూ శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివానిపల్లెలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.రాఘవ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా సమయానికి ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరికల్ నుంచి ఆత్మకూరు వైపు ఉదయం నారాయణపేట నుంచి కర్నూలు వెళ్లే ఒకే బస్సు ఉండడంతో విద్యార్థులతో పాటు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు మధ్యలోనే చదువులను మానేసి ఇతర పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువులు సాగాలంటే అధికారులు స్పందించి పాఠశాల, కళాశాలల సమయానికి బస్సులు నడిపించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉదయం 8:30 నుంచి 9:30 వరకు రోడ్డుపై విద్యార్థులు బైఠాయించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోవడంతో ప్రయాణికులు, వాహనాలకు ఇబ్బందులు పొద్దారు. దీంతో పోలీసుల అక్కడికి చేరుకొని విద్యార్థుల సమస్యను తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేందర్, మహేష్, మోహన్, అనిల్, శివ, వెంకటేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలంటూ..
జీపీ ఎదుట ప్రజా సంఘాల ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యనాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం ప్రజా సంఘాల నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు ముందు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలో పర్యటించి ఇంటింటికీ వెళ్లి నిరుద్యోగులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాల్యానాయక్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు యువజన సంఘం ఆధ్వర్యంలో చామన్నారు. గ్రామలో 450 కుటుంబాలు, 1500 జనాభా ఉందన్నారు. ఈ గ్రామాల్లో చదువుకున్న యువత 186 మంది ఉండగా కనీసం ఒక ఐదు మంది కూడా ఉద్యోగం రాలేదన్నారు. వీరంతా వ్యవసాయ కార్మికులుగా, ప్రైవేట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారన్నారు. 250 మంది రైతులు ఉంటే అందులో రుణ మాఫీ అయిన రైతులు 75 మంది మాత్రమే ఉన్నారని మిగితా రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రేషన్ కార్డు లేని వారు 66 మంది, ఇండ్లులేని నిరు పేదలు 50 మంది పైగా ఉన్నారన్నారు. గ్రామాల్లో విద, వైద్యం మౌలిక వసతులు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి శివ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జములయ్య , వ్యవసాయ కార్మిక సంఘం సాయిలు మహిళా సంఘం నాయకురాలు ఇంద్రమ్మ, యువజన సంఘం నాయకులు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయండి

• చంద్రబాబుకు టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-పెబ్బేరు



చంద్రబాబుతో రామన్‌గౌడ్

తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడుని కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలు, తెలుగు దేశం పార్టీ జెండా దిమ్మలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ క్యాడర్ చెక్కు చెదరలేదన్నారు. నాయకత్వ లోపం వల్ల కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొందన్నారు. పార్టీపై అభిమానం, మీ నాయకత్వంపై నమ్మకంతో ద్వితీయ స్థాయి నాయకులు ఇప్పటికీ పార్టీలో కొనసాగుతున్నారన్నారు. మీరు తెలంగాణలో పర్యటించి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో వారంలో ఒకరోజు సమయం కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో కొనసాగుతున్న నాయకులతో మాట్లాడి వారికి రాష్ట్ర, జిల్లా కార్యవర్గంతో పాటు, ఇతర అనుబంధ సంఘాల్లో అవకాశం కల్పిస్తే వారు ఉత్సాహంగా పార్టీకి పూర్వవైభం తెచ్చే అవకాశం ఉందని చంద్రబాబుకు వివరించినట్లు ఆయన తెలిపారు.

నేడు కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ సమీపంలోని బాలాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మిత్ర కంటి ఆసుపత్రి డాక్టర్ నాగ ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైద్య నిపుణలు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. శిబిరాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

సత్యసాయి సేవ మందిరంలో...

వనపర్తి జిల్లా కేంద్రంలోని రామ టాకీస్ ఎదురుగా గల సత్యసాయి సేవా మందిరంలో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సత్యసాయిసేవా సమితి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్న వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

• పట్టణ ప్రత్యేకాధికారి లక్ష్మప్ప



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి లక్ష్మప్ప

నవతెలంగాణ-అమరచింత

అమరచింత మున్సిపాలిటీలో సోమవారం నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పురపాలిక స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వి. మంగమ్మ అధ్యక్ష తన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప, తహసీల్దార్ బి.రమేష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మప్ప మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో వార్డు ఆఫీసర్ల ద్వారా పనులను చేయించాలని అధికారులను ఆదేశించారు. అమరచింతను స్వచ్ఛదనం-పచ్చదనంగా మార్చేందుకు అందరు సహకరించాలని కోరారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అమరచింత తహసీల్దార్ బి. రమేష్‌రెడ్డిని మున్సిపల్ అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు, ఆర్పీలు పాల్గొన్నారు.

సుప్రీ కోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకుల హర్షం

నవతెలంగాణ- మదనాపురం



మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏండ్లు అలుపెరుగకుండా సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కృషికి సహకరించిన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వంగూరు రామకృష్ణ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, బాబు గౌడ్, రాజశేఖర్ యాదవ్ , కృష్ణ యాదవ్, బోయకురుమన్న, అంజన్ యాదవ్, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటీలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను బీ.ఏ, బీకాం, బీఎస్సీలో ప్రవేశానికి ఈనెల 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ రఘునందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, ఇంతకుముందు ఫీజు చెల్లించలేకపోయిన వారు 18 తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు అధ్యయన కేంద్రం, ఫోన్ నెంబర్ 7382929699, టోల్ ఫ్రీ నెంబర్ 18005990101ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా అవాస్తవం

నవతెలంగాణ -అమరచింత



విలేకరులతో మాట్లాడుతున్న మణికుమార్

అమరచింత మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో 506 సర్వే నంబర్ గల పట్టా భూమిని కబ్జా చేశారని ఇటీవల కొందరు కాలనీవాసులు చేసిన ఆరోపణలు అవాస్తవమని పట్టాదారుడు మణికుమార్ తెలిపారు. శనివారం ఆయన సీపీఎం నాయకులతో కలిసి అమరచింతలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఉన్న 506 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పోను మిగతా ఒక ఎకరా మూడు గుంటలు భూమిని 2008లో ఆత్మకూరుకు చెందిన సయ్యద్ అస్లాం, అబ్దుల్ ఖాదర్‌తో కొనుగోలు చేశానని తెలిపారు. తనకు గిట్టని వారు కొందరు కాలనీ వాసులను రెచ్చగొట్టి ప్రభుత్వ భూమి కబ్జా చేశానని ఇటీవల మున్సిపల్ మిషనర్, తాసీల్దార్ కు ఫిర్యాదు చేశారన్నారు. అధికారులకు తన వద్దనున్న పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అధికారులకు చూపించినట్లు తెలిపారు. తాను కొనుగోలు చేసిన భూమిలో 26 గుంటలను 2018లో నాన్ అగ్రికల్చర్ నాలా పరిమిషన్ తీసు కొని ప్లాట్లు చేసి తన కుటుంబ సభ్యులకు ఇచ్చానని ఇంకా 17 గుంటల భూమి ఉందన్నారు. తాను కొనుగోలు చేసిన భూమిని రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సర్వే అనంతరం ప్రభుత్వ భూమి ఉన్నట్లు తేలితే కాలనీకి అప్పగిస్తానని తెలిపారు. సమావేశంలో సీపీ ఎం ఆత్మకూరు కార్యదర్శి ఎం.రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

ఈనెల 14వ తేదీన జరగనున్న 3వ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కక్షిదారులు విధిగా హాజరుకావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డి.రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఆగస్టు 14న నిర్వహించే 3వ జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకొని వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుండి ఉపశమనం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సేల్ జడ్జి సబిత, న్యాయమూర్తులు ఎస్.శ్రీనిధి, మౌనిక, మమత రెడ్డి, అదనకు ఎస్పీ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ వినతి



నవతెలంగాణ-బల్మూరు

బాలుర, బాలికల హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం డిప్యూటీ తహసిల్దార్ పర్సు నాయక్‌కు, కేవీపీ ఎస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని సంబంధిత వసతిగృహం అధికారి పాండు నాయక్ విద్యార్థుల పట్ల ఎలాంటి బాధ్యత లేకుండా బాధ్యతారాహిత్యం వ్యవహరిస్తున్నాడని, పిల్లల చేత వెట్టి చాకిరి చేయిస్తున్నాడని ఆరోపించారు. స్థానిక బీసీ బాలికల వసతి గృహం కేజీబీవీ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థినీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తమ పరిశీలనలో చూసామన్నారు. మండల పరిధిలోని కొండనాగుల ఎస్టీ బాలుర వసతి గృహంలో, బీసీ బాలుర వసతి గృహంలో సమస్యలు పరిష్కరిం చాలన్నారు. మండలంలోని బాణాల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రామ్లాలుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాణాల హెచ్ఎం విద్యార్థుల పట్ల సరైన మెనూ పాటించక విద్యార్థులను అనారోగ్యాలకు గురి చేస్తున్నాడని తాము పరిశీలించామని, సంబంధిత రామ్లాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బాణాల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, స్థానిక ఎస్సీ బాలుర ఒకటి గృహం వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని లేనిచో కేవీపీఎస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్‌లు ప్రారంభం

నవతెలంగాణ-కందనూలు

2024-25 సంవత్సరానికి గాను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ కమర్ షాజహాన్ సుల్తానా,అంబేద్కర్ కో-ఆర్డినేటర్ వర్కాల శ్రీనివాస్ తెలిపారు.ఆగస్ట్ 18 వరకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ పొందాలని తెలిపారు. ఇంటర్ లేదా ఏదైనా రెండేళ్ల డిప్లొమా కోర్స్ పూర్తి చేసిన వారు డిగ్రీ దరఖాస్తుకు అర్హులని తెలిపారు. మరింత సమాచారం కోసం 7382929779 నంబర్‌ను లేదా కళాశాలలో సంప్రదించాలన్నారు. అదేవిధంగా 2, 3వ సంవత్సరం విద్యార్థులు ఆగస్ట్ 18 వరకు అడ్మిషన్ ఫీజ్ చెల్లించాలన్నారు. ఆదివారం తగతులను సద్వినియోగం చేసుకోండి. అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు 2వ సెమిస్టర్ తరగతులు జూలై 28 నుండి ప్రారంభమయ్యాయని విద్యార్థులు ప్రతి ఆదివారం తరగతులకు హాజరై వినియోగించుకోవాలన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ మృతి



నవతెలంగాణ-బిజినాపల్లి

మండలంలోని వెలుగొండ గ్రామానికి చెందిన కడారి నీలమ్మ(35) గురువారం తన వ్యవసాయ పొలంలో పత్తి పంటకు పురుగుల మందు స్ప్రే చేసింది. అదేరోజు భార్య భర్తలు గొడవపడారు. మృతురాలు మనస్థాపానికి గురై కాల్వలో పడి మృతి చెందింది. విషయం తెలిసిన స్థానిక పోలీసులు వాట్సప్ ద్వారా సమాచారం తెలపడంతో వెలుగొడ గ్రామ వాసిగా తెలుసుకుని వారి కుటుంబానికి సమాచారం ఇచ్చారు. మృతురాలి కుమారుడు కడారి శివ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మోకపై ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-తాడూర్

అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మోకాపై ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు.మండల పరిధిలోని గుంత కోడూర్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం దళితులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 20మంది దళితులకు అసైన్మెంట్ పట్టా సర్టిఫికెట్ ప్రభుత్వం1998లో టీడీపీ ప్రభుత్వంలో 20మంది రైతులకు అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం రికార్డులో(ఆర్ఓఆర్) ఎక్కించకుండా దళితులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరగడం, ఆర్డిఓ ఆఫీస్ చుట్టూ తిరగడం తప్ప ఆన్‌లైన్‌లో ఎక్కించుకోకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని వెంటనే రికార్డులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అందాద 100 ఎకరాలు వివిధ గ్రామాలలో అసైన్మెంట్ భూమి ఉందని గత 15ఏళ్ల క్రితం అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి ఇప్పటివరకు చాలామంది దళితులు, బీసీలు, బలహీన వర్గాలు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నారు. దీని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంతటి మన్యం, అంతటి చంద్రయ్య, ఆటో పరశురాములు, సైదులు, శ్యామ్, రామకృష్ణ, బంగారయ్య, నరసింహ, మల్లేష్, పరశురాములు పాల్గొన్నారు.

'పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు నడుస్తున్న మంత్రి జూపల్లి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు గ్రామాలలో 8 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ గురుకులాలుగా మార్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన సొంత నిధులతో గ్రామ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు దాదాపు రూ.40లక్షల నిధులను మంజూరు చేసిన నేపథ్యంలో నేడు వాటికి సంబంధిత పనులకు కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ మండల సీనియర్ నాయకులు నల్ల బోతుల గోపాల్ రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ కొండూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మతేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా జూపల్లి కృష్ణారావు ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పొట్లపల్లి నాగరాజు, భాస్కర్, భాస్కర్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు, యువకులు పలుస రవి, విజయ్ గౌడ్, ఖలీల్, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు క్రాంతి కుమార్, శివ పాల్గొన్నారు.

గడువులోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేస్తాం

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలో నాన్ లేఔట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ప్రభుత్వం విధించిన గడువు మార్చి 2025 నాటికి సజావుగా పూర్తయ్యేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడీఓసీ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్ఆర్ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలు పెట్టాలని నిర్ణయించామన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్రస్థాయి నుంచి అందిస్తామన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ల వివరాలు సమర్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పని చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి అన్ని విధాల అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రులకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డీపీఓ కృష్ణ, కలెక్టరేట్ తహసిల్దార్ కార్తీక్‌కుమార్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట కల్వకుర్తి పట్టణాల మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి

- రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిత్తల్

ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిత్తల్ ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలన్నారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్, అదన కలెక్టర్ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను రానున్న వారం రోజుల్లో క్లియర్ చేయనున్నట్లు రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తులను వేగవంతంగా క్లియర్ చేయాలన్నారు. ఆర్డీవోలు తమ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుల సమస్యలను పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకూ ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తిరస్కరిస్తే, ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులను నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఓపెన్ చేసేందుకు, వాటి పరిష్కారానికి అవసరమైన రిపోర్టులు అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ దరఖాస్తు లు, రికార్డులు పరిశరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలపై, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులన్ని పరిశీలించి జీరో స్టేజికి తీసుకురావాలని గడువు విధించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు







నవతెలంగాణ-అచ్చంపేట

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట సెక్టార్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని హాజీపూర్ సెక్టార్ అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సీడీపీఓ దమయంతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత 0-6 నెలల పిల్లలకి అనుబంధ పోషకాహారం, గర్భిణీ, బాలింతలు తీసుకునే ఆహారం తల్లులకు వివరించారు. తదుపరి అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ రాజేంద్ర, వెంకటమ్మ, రేణుక, అంగన్వాడీ టీచర్లు విమలమ్మ, అండాలమ్మ, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తల్లిపాల వార్షికోత్సవంలో భాగంగా శనివారం మండల పరిధిలోని 1, 2, 3వ వార్డులలోని గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ టీచర్లు సులోచన, శ్రావణి, వరలక్ష్మిలు తల్లిపాలపై అవగాహన కల్పించారు.

తిమ్మాజిపేట : మండలంలోని లక్ష్మీ నాయక్ తండాలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ టీచర్ రామేశ్వరి, సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ శాలి, ఆయా శాంతి, గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

పురుగులన్నం మాకొద్దంటూ విద్యార్థుల ఆందోళన

- వెల్దండ మోడల్ కళాశాల బాలికల వసతి గృహంలో వైనం
- కడుపు నొప్పితో విద్యార్థుల అవస్థలు





నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని మాడల్ కళాశాల బాలికల వసతి గృహంలో ఉడికి ఉడకని పురుగుల అన్నం పెడుతున్నారని, పురుగుల అన్నం మాకొద్దు అంటూ విద్యార్థులు వసతి గృహంలో శనివారం ఉదయం భోజనం చేయకుండా నిరసన తెలిపారు. గత కొన్ని రోజులుగా వసతి గృహంలో భోజనం మెనూ పాటించడం లేదని, అన్నంలో తరచూ పురుగులు వస్తున్నాయని, ఉడికి ఉడకని అన్నం తినలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.



ఈరోజు ఉదయం టిఫిన్‌కి బదులుగా అన్నం వండిన అందులో సైతం పురుగులు వచ్చాయని ఆరోపి స్తూ కళాశాల విద్యార్థులు తమ పెట్టుకున్నా అన్నం తినకుండా నిసర తెలిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత కొన్ని రోజులుగా నాణ్యతలేని భోజనం తినడం కారణంగా ప్రతినిత్యం విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో రాత్రి వేళలో ఒకే వాచ్‌మెన్ ఉండ డంతో రాత్రి పలువురు విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో చికిత్స కోసం శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి నడుచుకుంటూ వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని విద్యార్థులు తెలిపారు. ఉన్న ఒక్క వాచ్‌మెన్ కడుపు నొప్పితో బాధపడుతున్న వారిని ఆస్పత్రికి తీసుకెళ్తే హాస్టల్‌లో విద్యార్థులు ఒక్కరే ఉన్నారన్నారు. హాస్టల్ లో ఏఎన్ఎం ఏర్పాటు చేయాలన్నారు. గతవారం రోజులుగా సక్రమంగా తిండి లేకపోవడంతో విద్యార్థులు కడుపునొప్పి, తదితర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల అన్న మాకొద్దంటూ ఆందోళన చేస్తున్న సమాచారం తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు హాస్టల్‌కు చేరుకుని విద్యార్థుల భోజన సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఇంచార్జ్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ఎస్ఓ స్రవంతిని వివరణ కోరగా వసతులు గృహానికి కేర్ టేకర్ స్వరూప పూర్తి బాధ్యత వహిస్తుందని, కేవలం మాకు సూపర్వైజింగ్ అథారిటీ మాత్రమే ఉంటుందనీ వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సంతోష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

టీ-సేఫ్ యాప్‌పై విద్యార్థినులకు అవగాహన



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా షీ-టీం ఇన్చార్జి విజయలక్ష్మి శనివారం గుడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులతో సమావేశం ఏర్పాటు చేసి షీ-టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కొత్త టీ-సేఫ్ యాప్‌పై గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా ప్రయాణంలో ఉన్నప్పుడు అమ్మాయిలు, మహిళలు ఈ టీ-సేఫ్ యాప్‌ని తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని తప్పక ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు, మోసాలకు గురవుతున్నారని జాగ్రత్తగా ఉండాలే తప్ప అధైర్య పడొద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండా షీ-టీంను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. వేధింపుదారులపై ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామ న్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థినులపై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ సంస్థ చూస్తూ ఊరుకోదని, అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల, జిల్లా కేంద్రాలలో షీ-టీం పని చేస్తుందని, బాధితులు 100 లేదా 8712657676 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. అలాగే విద్యార్థులకు సోషల్ మీడియా వాడకం, భరోసా కేంద్రం సేవలు, ఫోక్సో చట్టం నిబంధనల గురించి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురుమయ్య, ఇతర ఉపాధ్యాయులు, షీ-టీం సభ్యులు వెంకటయ్య, భరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

వివోఏలు, సీసీలు సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-వంగూరు

వివో ఏలు సీసీలు సమన్వయంతో పని చేయాలని ఏపీఎం చంద్రయ్య శ్రీనిధి అధికారులు శనివారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాలు తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించడంలో మీ యొక్క కృషి ఉండాలని సూచించారు. శ్రీనిధి డబ్బులు కానీ మహిళా సంఘాలు తీసుకున్న పొదుపు డబ్బులు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అని అవగాహన కల్పించారు. చిన్న చిన్న కుటీర పరిశ్రమలకు ఉపయోగించుకొని మహిళలు ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రామస్వామి శంకర్ నిర్మల వివో ఏలు జంగయ్య రామస్వామి తదితరులు ఉన్నారు.



కల్వకోలులో లోపించిన పారిశుద్ధం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పి.శంకర్, నాయకులు గ్రామం లోని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 20ఏళ్లుగా మురుగు పెద్ద కాలువలో మురుగునీరు ఏరులై పారుతున్న అధికారులు, పాలక పార్టీల నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడల్లా మరమ్మతులు చేపిస్తామని చెప్తూ కాలం గడుపుతున్నారే తప్ప, నేటికీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో ఏ రోడ్డుకెళ్ళి చూసినా డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే మురుగునీరు పారడం వల్ల విష జ్వరాలు వస్తున్నాయినీ, కనీసం గ్రామంలో మెడికల్ క్యాంపులు గానీ, ఇతర ఆరోగ్యానికి సంబంధించిన సౌకర్యాలు ఏవి కల్పించడం లేదన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాన్నారు. డ్రైనేజీ వ్యవస్థకు తక్షణమే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల పొగ ఇతర అత్యవసర పనుల్ని తర్వీకతను పూర్తి చేయాలనీ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య, సతీష్, కేశవులు, సామి, పుల్లయ్య, పూజారి రాముడు, శివ, శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరుమయమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మురుగునీరు మల్లుకొని అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఈగలు, దోమలు ఈ మురుగునీటిలో స్థావరం ఏర్పాటు చేసుకున్నాయి. పాఠశాల ఆవరణ దోమలకు నిలయంగా మారడంతో విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా హైస్కూల్ ఆవరణలో మురుగునీరు దర్శనమిచ్చింది. అదేవిధంగా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో కూడా మురుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి దుర్గంధం వ్యాపిస్తుంది. బీసీ కాలనీలో పలు చోట్ల డ్రైనే జీలు లేకపోవడంతో మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉందని కాలనీవాసులు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి మురుగు నీటిని తొలగించి ఉన్నత పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను కాపాడాలని బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో తక్షణమే సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరిచి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. అధ్యయన యాత్రలో స్థానిక సీపీఐ(ఎం) నాయకులు వి.రాజేష్, కల్వకోల్ రాములు, మరాఠీ వెంకటయ్య, సి.పర్వతాలు, ఎం.చంద్రశేఖర్, పొడెండ్ల రాజు, వట్టేల రాజు, వట్టేల ధర్మయ్య పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో ముఖ్య మంత్రి సహాయ నిధి లబ్దిదారులకు ఎమ్మెల్యే శనివారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'



నవతెలంగాణ - ఊట్కూర్

తక్షణమే కొత్త పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇల్లు రైతు భరోసా అందించాలని, ధరణి, భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 8న కలెక్టరేట్‌కు తరలిరావాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు సలీమ్, చంద్రములు, ఎస్.వెంకటేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను ఇచ్చి ఓట్లు వేసుకొని గద్దెనెక్కారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారాన్ని చేపట్టి ఏడు నెలలు కావస్తున్న నేటికీ రైతు భరోసా పెన్షన్లను పెంచి కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ఇందిరమ్మ పాలన అంటూ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఏ ఒక్క పేద ప్రజలకు ఇల్లు దక్కలేదని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు జీవన భృతి ఇస్తామని ప్రకటించడమే తప్ప అమలు కాలేదన్నారు. ఖరీఫ్ పంటలకు రైతు భరోసా ఎకరాకు 15వేల రూపాయలు అందలేదన్నారు. తక్షణమే ఆరు గ్యారెంటీలే అమలు చేయాలని ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని అనేక డిమాండ్లతో ఆగస్టు 8న నారాయణపేట కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన. అలాగే ఆగస్టు 21న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ మండల సహాయ కార్యదర్శి రాజేశ్వరి, అంజమ్మ నరసింహులు, బాబులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ఘనంగా అన్న ప్రసన్న



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో తల్లి పాలు వారోత్సవాల భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి, పంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్స్, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు.. డ్రాగన్ షోటోకన్ కరాటే విద్యార్థులు



నవతెలంగాణ - మక్తల్

ఆగస్టు 4న ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం గాజువాకలో జరగబోయే 3వ జాతీయస్థాయి కరాటే పోటీలకు మక్తల్ నేరడగం నారాయణపేట జిల్లా వారీగా 35 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కరాటే పోటీలకు 9 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొననున్నాయని కరాటే వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ సలాం ఉమర్ తెలిపారు. డ్రాగన్ షోటోకన్ కరాటే, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ కె.అంజన్ ప్రసాద్, చీఫ్ ఎగ్జామ్ విన్నర్ అంబ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, డ్రాగన్ షోటోకన్ కరాటే, స్పోర్ట్స్, మహబూబ్‌నగర్ అర్బన్ ప్రెసిడెంట్, మోసీస్‌జి, కరాటే కోచేస్ అశోక్, ధర్మ అనిల్, గర్ల్స్ మాస్టర్స్, అక్షర, ప్రతీక, ధరణి, హరిప్రియ, బాయ్ మాస్టర్, ధనుష్, నిహాల్ పాల్గొన్నారు.

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఈనెల 5 తేదీ (సోమవారం) నుండి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం .ఎంపీడీవో ధనంజయ గౌడ్ .ఎంపీడీవో కార్యాలయ సూపర్ డెంట్ కొండయ్య తో పాటు అధికారులు అన్నారు మండల పరిధిలోని ఊట్కూర్ పగిడి మారి కొత్తపల్లి తో పాటు అన్ని గ్రామపంచాయతీలలో స్వచ్ఛతనం పచ్చదనం పై సనహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని 9 తేదీ వరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించుటపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ మహిళా సంఘం సభ్యులు యువత యువతీలు రాజకీయ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు దశల వారి కార్యక్రమంలో తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు ఆయా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ మహిళా సంఘం సభ్యులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మక్తల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలను సాధించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం జక్లేర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తినీ రుచి చూసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా సులభతర పద్ధతులలో పాఠాలను బోధించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం

- రైతు కోరుకున్న మందు కోరుకున్న ధరకే ఇవ్వడం సొసైటీ ఉద్దేశం
- ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి, ఎంపీ డీకే.అరుణ



నవతెలంగాణ - నర్వ

రైతు కోరుకున్న మందు కోరుకున్న.. ధరలకు అందించడమే సొసైటీల ముఖ్య ఉద్దేశమని, రైతులను ఆర్థికంగా అభివృద్ధి పరిచి రైతులు రాజులు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ డీకే.అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా కానీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గానీ రైతుల కోసం వస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని, సబ్సిడీలను అర్హులైన రైతులకు అందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఏసీఎస్, ఆగ్రోస్ సంస్థల ద్వారా రైతు కోరుకున్న ధరలకే ఎరువులను, మందులను రైతులకు అందించేందుకు లబ్ది జరుగుతుందన్నారు. అంతకంటే ముందు ఎంపీ డీకే.అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీని అర్హులైన రైతులకే వర్తించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా రైతులకు అందించే ఎరువులపై కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీని ఇవ్వడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఒక రైతుకు సగటున ఒక ఎకరా సాగుకు అయ్యే ఎరువులపై సుమారుగా 18వేల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు సంవత్సరానికి మూడు విడుదలలో పీఎం కిసాన్ పథకం ద్వారా 6వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. రైతు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీని అందజేస్తున్నారు. నర్వ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్ అధ్యక్షతన హలో క్రాఫ్ట్ ఆధ్వర్యంలో సొసైటీ ఆవరణలో ఫార్మర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సత్యపాల్ రెడ్డి సొసైటీ హెడ్ ఆధ్వర్యంలో రైతులకు పేను బంక, పచ్చ దోమ, తామర, వేరు పురుగు వంటి వాటిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ఆధ్వర్యంలో విక్రయించే మందులను 35 కంపెనీలతో టైప్ అయ్యి అన్ని కంపెనీల కంటే తక్కువ ధరలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందులతో పాటు స్ప్రేలు, తార్పాలిన్లు ఇతర వస్తువులను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం సొసైటీ ద్వారా తీసుకున్న రుణం మాఫీ అయిన రైతులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగన్న, రాములు నాయక్, వెంకటేశ్వర రెడ్డి, పల్లె శేఖర్‌తో పాటు ఇతర పలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య, సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి, సిద్దార్థరెడ్డి, రవీందర్ రెడ్డి, ఇతర నాయకులు మహేశ్వర్ రెడ్డి, దండు అయ్యప్ప, వెంకటేశ్వరరావు, జగన్నాథ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరణప్ప, డి.కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ నీరజ్, సుధాకర్‌రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోలుబండ వెంకటేష్, మహేష్, రవి సాగర్, విండో సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు, వివిధ ఎరువుల కంపెనీల హెడ్లు పాల్గొన్నారు.



పురుగుల అన్నం తినలేమని కేజీబీవీ విద్యార్థుల ధర్నా

- న్యాయం కావాలి.. ఎస్ఓను తొలగించాలి
- మహబూబ్‌నగర్-తాండూర్ ప్రధాన రహదారి
- తహసీల్దార్ కార్యాలయం ముందు
- కేజీబీవీ విద్యార్థుల ధర్నా
- మూడు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్



నవతెలంగాణ - కోస్గి

ఉడికి ఉడకని అన్నం.. నీళ్ల చారుతో మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న పాఠశాల సూపర్వైజర్ పట్టించుకోవడంలేదని శనివారం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం లేదని, సరైన మెనూ పాటించడం లేదని, పాఠశాల ఎస్ఓ తమతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, బాధ చెప్పుకునేందుకు తల్లిదండ్రులను సైతం కలవనీయడం లేదని, వెంటనే ఎస్వోను తొలగించి తమకు న్యాయం చేయాలని మహబూబ్‌నగర్-తాండూర్ ప్రధాన రహదారిపై సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. కలెక్టర్ రావాలి.. న్యాయం చేయాలి.. కలుషిత ఆహారం వద్దు.. పౌష్టికా హారమే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. ఎస్ఓను తొలగిస్తే తప్ప తాము వెళ్లేది లేదని భీష్మించుకొని కూర్చోవడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. సీఐ దస్రు నాయక్, ఎస్ఐ రమణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మాజీ సర్పంచ్ వెంకట రాములు, మండల తహసీల్దార్‌తో మాట్లాడిస్తానని చెప్పడంతో అక్కడ నుండి తహసీల్దార్ కార్యాలయానికి విద్యార్థులను తీసుకెళ్లారు. అప్పుడే అక్కడికి చేరుకున్న జేసీడీఓ పద్మ నళిని విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. సత్వరం న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు వెనుదిరిగారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని దాసరిదొడ్డి గ్రామంలో అంగన్వా డీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలను ఉద్దేశించి అంగన్వాడీ టీచర్స్ బసవలిం గమ్మ, సువర్ణ, ఏఎన్ఎం పద్మ, ఎంయూపీఎస్ ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి అరవింద్ మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి బిడ్డ బలంగా ఆరోగ్యంగా ఉంటాడని తెలియజేశారు. మొదట గర్భం నుండి గర్భిణీలు పౌష్టికారమైన హార పదార్థాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్డుతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో ఒకపూట భోజనం చెయ్యాలని గర్భిణులకు, బాలింతలకు, సూచించారు. క్యాల్షియం, ఐరన్ పెరుగుతుందని తెలియజేశారు. ప్రతి గర్భిణీ గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడీ సెంటర్‌లో నమో దు చేసుకోవాలని, ఏఎన్ఎం దగ్గర నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయలు. కవిత లక్ష్మి, నర్మదా, ఆశా వర్కర్స్ ఎస్.పార్వతమ్మ జి.వెంకటమ్మ, వివోఏ, నరసింహ, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

- ఆగస్టు 8న చలో నారాయణపేట తరలిరండి



నవతెలంగాణ - ఊట్కూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను దక్షిణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు అన్నారు. మండలంలోని పెద్ద జట్రం, నిల్‌గుర్తి, ఊట్కూర్ గ్రామాలలో ప్రజా ఆందోళనకు తరలిరావాలని ప్రత్యేక క్యాంపెను నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్నర్ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు ఎల్కోటి చెన్నప్ప మాట్లాడుతూ గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఎకరాకు పదిహేను వేల రూపాయల చొప్పున రైతు భరోసాను ఇస్తా మని చెప్పి 8 నెలలు కావస్తున్న ఇంతవరకు అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలన్నారు. వ్యవసా య కూలీలకు 12 వేల రూపాయల జీవన భృతిని, భవన నిర్మాణ కార్మికులకు, వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు కొత్త పింఛన్లు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం తహసి ల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ అనేక మంది రైతులు భూ సమస్యలను పరిష్కరించమని దరఖాస్తులు చేసిన పరిష్కరించకుండా ఎండార్స్మెంట్లు జారీ చేస్తున్నార న్నారు. వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం ప్రజలు ఆందోళనలో ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఆగస్టు 8న నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆందోళన, ఆగస్టు 21న చలో హైదరాబాదు కార్యక్రమానికి తరలిరావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద జట్రం నరసింహ, నాగప్ప, అమీనుద్దీన్, శంకరప్ప, మైబు, హనుమంతు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ

- నర్వ సహకార సంఘం ఎరువుల దుకాణం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ గందరగోళం
- శిలాఫలకం పై వేయబడ్డా పేర్లతో గొడవ



నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణము ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ రాజుకుంది. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు లేకపోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని పేరును ఎందుకు వేశారని ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పేరును తొలగించాలని బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై కాసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎంపీ డీకే.అరుణ ప్రోటోకాల్‌పై స్పందించి ప్రోటోకాల్ పాటించేందుకు అధికారులను భాగస్వామ్యం చేయాలని ఎలాంటి ఘర్షణ లేకుండా ఉంటాయని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు కూర్చొని శిలాఫలకంపై, ప్రోటోకాల్ అంశాలపై చర్చించుకుని నిర్ణయం తీసుకోవా లన్నారు. కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీజేపీ నాయకులను ఎంపీ డీకే.అరుణ సముదాయించే ప్రయత్నం చేశారు. కొంత సమయం శిలాఫలకం ప్రారంభోత్సవం దగ్గర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు వర్గాలను పోలీసు అధికారులు సముదాయించారు.

మెరుగైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మయ్య ఆరోగ్యం బాగా లేనందున వెల్దండ లోని యేన్నమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అక్కడికి చేరుకొని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పద్మయకు మనో ధైర్యాన్ని కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయాలి

వెల్దండ : మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేసి చిన్నారులకు అంగన్వాడీ కేంద్రం అందుబాటులోకి తేవాలని గ్రామ బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్‌అన్నారు. శనివారం గ్రామం నాయకుడు అశోక్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.

ఇన్‌ఛార్జి సహాయకురాలతో కేంద్రం నిర్వహణ ఇబ్బందికరంగా ఉందని వెంటనే రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే శ్రామిక రాజ్య స్థాపన

- యం.నరసింహ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి
- పెట్టుబడిదారీ దోపిడి వ్యవస్థకు ఆజ్యం పోస్తున్న మోదీ ప్రభుత్వం
- ప్రారంభమైన ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల కార్మిక చైతన్య శిక్షణ తరగతులు



నవతెలంగాణ-కందనూలు

బలమైన కార్మిక వర్గ పోరాటాల ద్వారానే శ్రామిక రాజ్య స్థాపన సాధ్యమవుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సింగల్ విండో మినీ ఫంక్షన్ హాల్ ఏఐటీయూసీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, కార్మిక చట్టాలపై కార్మిక చైతన్య శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ముందుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ శిక్షణ తరగతుల ప్రారంభ సభలో ఎం.నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండే కార్మిక సంఘాలు నెలకొల్పి కార్మికుల హక్కుల సాధనకై దేశ కార్మిక వర్గం అశేష త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ సంక్షేమాన్ని విధ్వంసం చేస్తూ పెట్టుబడిదారి దోపిడి వ్యవస్థను మరింత పెంచేందుకు నయా ఉదారవాద విధానాలతో ఆజ్యం పోస్తుందని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ బహుళ జాతి గుత్త దళారి పెట్టుబడిదారులకు అప్పనంగా అప్ప చెప్పేందుకు ప్రైవేటుపరానికి ఎర్ర తివాచీలు పరిచిందని ఆరోపించారు. కోటానుకోట్ల అసంఘటిత రంగ కార్మిక వర్గం కనీస వేతనాలకు నోచుకోక వెట్టిచాకిరికి గురవుతున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన పాలకులు అమలు చేయడం లేదని, దీని ఫలితంగా కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఆర్థిక, శారీరక శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ కార్మిక వర్గ చరిత్ర అనే అంశంపై మాట్లాడుతూ దేశ కార్మిక వర్గ పోరాటాల ఫలితంగానే 8గంటల పని విధానం కార్మికుల సంక్షేమ పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత లాంటి చట్టాలు రూపకల్పన జరిగాయని యావత్ కార్మిక వర్గ చరిత్ర పుటలు మొత్తం త్యాగాలతో నిర్మితమైనవి అని కార్మిక వర్గమే లేకపోతే దేశ సంపద సృష్టి ఆగిపోతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం.బాల నరసింహ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనునిత్యం రాజకీయ ఆర్థిక సామాజిక అంశాలను అధ్యయనం చేయాలన్నారు. సమాజ నడవడికకు శ్రామికులే ఇరుసులన్నారు. నేటి రాజకీయ పార్టీలకు కార్మిక వర్గ దృక్పథం కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు తప్పేట కిరణ్ కుమార్, కార్యదర్శి మారేడు శివశంకర్, గద్వాల జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, మాసన్న, మహబూబ్‌నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సిహెచ్.కొండన్న, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జీ, కేశవల్ గౌడ్, వివిధ రంగాల కార్మిక నేతలు టి.శ్రీహరి, పి.వెంకటేష్, బాలపీరు, శ్రీనివాసులు, జి.రమేష్, రాము, జే.నరసింహ, బి.చెన్నయ్య, లక్ష్మీపతి, గోపాల్, వాసు, యం.రఘు, గోపిచారి, రంగయ్య, మహేష్, పద్మ, వెంకటమ్మ, విజయలక్ష్మి, సుజాత, మన్నెమ్మ, చంద్రమ్మ, పద్మ అలివేల, లక్ష్మమ్మ నాగలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన

- మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక



నవతెలంగాణ - గట్టు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంపై ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఐదో తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు చేయవలసిన కార్యక్రమాలపై ఎంపీడీవో చెన్నయ్య అందరికీ అవగాహన కల్పించారు.గ్రామంలోని అందరిని సమావేశపరిచి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎంపీఓ రవికుమార్ , అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు,ఏపీఎం సాంబశివుడు, ఏపీఓ స్వామి ,పంచాయతీ కార్యదర్శులు, సీసీలు పాల్గొన్నారు

వాహనాల తనిఖీ

నవతెలంగాణ - ధరూర్



కేటి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె చేక్‌పోస్టు దగ్గర సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చి పోయే వాహనాల్లో రవాణా చేస్తున్న సామాగ్రిని క్షుణ్ణంగా మోటార్ వెహికల్ తనిఖీ నిర్వహించారు. స్థానిక మండల ఎస్సై శ్రీనివాస్ రావు.ఈసందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వారి వెంట ఉంచుకో వాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహన దారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని వాహనదారులకు హెచ్చరించారు. వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఎస్సై వెంట పోలీస్ సిబంది విజయ్, మహేష్ పాల్గొన్నారు.

కోనో కార్పస్ మొక్కలు తొలగించండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



18వ, వార్డులోని పట్టణ ప్రకృతి వనం, వాటర్ ట్యాంక్ పార్కులలో వ వృద్ధులు,పిల్లలు, పెద్దలు అందరూ వాకింగ్ చేస్తూ సేద తీరుతూ ఆరో గ్యాన్ని కాపాడు కోవడానికి వస్తూ ఉంటారు కానీ పార్క్ లో ఉన్న, కనీసం పక్షి కూడావాలని అత్యంత ప్రమాద కరమైన, శ్వాసకోశ వ్యాధులకు కారణ మవుతున్న కోనో కార్పస్ చెట్ల వల్ల ప్రజలు ఆరోగ్యానికి బదులుగా అనారోగ్యానికి గురవు తున్నారు. తమ శ్వాసకోశ వ్యాధు లకు ఈ చెట్లు కారణమవు తున్నాయని తెలిపారు. గమనించిన 18వ వార్డు కాలనీవాసులు మొక్కలను తొలగించి వీటి స్థానంలో చక్కటి ఆక్సిజన్ ఇచ్చి, ఆరోగ్యాన్ని కాపాడే మొక్కలు నాటాలని కోరారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారు లను, మున్సిపల్ అధికారులను మన వార్డు మన, మన శుభ్రత మన ఆరోగ్యం టీం సభ్యులు సోషల్ మీడియా ద్వారా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

సరైన కెరీర్‌తోనే భవిష్యత్ : ప్రియాంక



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జరిగిన లికెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలి లో జోగుళాంబ గద్వాల జిల్లా ఉపాధి కల్పన అధికారి .ప్రియాంక పాల్గొని మాట్లాడారు.. ఇందులో భాగంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. విద్యార్థిని,విద్యార్థులు తమ భవిష్యత్ కొరకు ఇప్పటి నుంచే బాటలు వేసుకోవాలని సూచించారు.సరైన కెరీర్‌ని ఎంచుకోవడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడతారని సూచించారు.పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఏవిధంగా ఉండాలనే విషయాన్ని, ఎటువంటి కోర్సులను తీసుకొంటే ఏ రకంగా స్థిర పడవచ్చు అనే వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,.సురేష్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, రమణమ్మ, జాకీర్ హుస్సేన్,లోకేశ్వరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మన్నెమ్మ మృతి

నవతెలంగాణ - గట్టు



మండలం మాచర్ల గ్రామానికి చెందిన పేటగౌడ మన్నెమ్మ అనారోగ్యంతోమృతి చెందింది. విషయం తెలుసుకొని వారి స్వగృహా నికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నూర్ పాషా,రాజు నాయుడు,రాము,నల్లగట్ల రాము,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలను త్వరలోనే పూర్తి చేస్తాం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యదావిధిగా వైద్య సహాయం అందేలా చూడాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటదాస్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.మండల పరిధిలోని అవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్నాళ్ళుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరిగా ఉంటుందని ఎక్కడ పని చేసిన పనిచేసే వాళ్లకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. బదిలీలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు.తిమ్మాజీపేట ఆరోగ్య కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకున్న సూపర్వైజర్ గౌస్ ను ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనదని సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. నాలుగు సంవత్సరాలు పైబడి విధులు నిర్వహించిన వైద్య సిబ్బంది బదిలీ అయ్యారని వారి స్థానంలో ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బంది గౌస్, బాలరాజ్, సునంద, రేణుక, ప్రమీల, రాజేశ్వరి, లను శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, డాక్టర్ ఇస్మాయిల్, డాక్టర్ కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

జూరాలలో 37 గేట్లు ఎత్తివేత

- జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద నీరు

నవ తెలంగాణ -ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర శనివారం అధికారుల సమాచారం వరకు కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుండి స్వల్పంగా వరదనీరు తగ్గడంతో జూరాలలో కూడా స్వల్పంగా తగ్గింది. అదే తరుణంలో ప్రాంతం నుండి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుండి 2 లక్షల 90 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. ప్రాజెక్టులో 37 క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల 50వేల 786 నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. 920 నీటిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి 8ఎంసిల 4504 వాటర్ ఇవ్వనట్లు అధికారులు తెలిపారు. నెట్టెంపాడుకు 750 కోయిల సాగర్‌కు 315 లెఫ్ట్ కెనాలుకు 820 రైటు కెనాల్లకు 731 క్యూసెక్కుల నీరును వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాల్వలకు రెండు లక్షల 70 వేల 452 క్యూసెక్కుల నీరును వదులుతున్నట్లు పిజె పీ అధికారులు తెలిపారు

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాటాడుతూ, ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఆన్ లైన్ లో పెండింగ్ గా ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు.సక్సేషన్, మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ గా ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా తహసీల్దార్లు ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకను ఆర్డీవో, తహసిల్దార్ల లాగిన్ లో పెండింగ్ గా ఉన్న ధరణి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రామచందర్ , కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి వీరభద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాదిగ కల నేరవేరడంతో సంతోషం: సంపత్ కుమార్

నవతెలంగాణ - అయిజ



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజ నర్సింహ ఆధ్వర్యంలో బేగంపేట్ లోని మాదిగ నాయకుల సమావేశం లో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్ ఏ.సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం మందకృష్ణ మాదిగ తో పాటు లక్షలాది మంది మాదిగల కల నెరవేరడం తో చాలా సంతోషంగా ఉందన్నారు.అప్పట్లో ఉషమేర కమిటీ వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేస్తూ . అసెంబ్లీ లో శాసన సభ్యులు గా ఉన్నప్పుడు మాదిగల పక్షాన నిలబడ్డ నాకు ఆరోజు రేవంత్ రెడ్డి మద్దతుగా నిలిచారు. మళ్ళీ ఈ రోజు ముఖ్యమంత్రి హెూదాలో మాదిగల పక్ష పాతిగా నిలిచి దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ముందుకు మాదిగల కోసం అవసరం అయితే ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకువస్తానని చెప్పడం సంతోషకమన్నారు.కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే మాదిగలకు న్యాయం జరిగిందని దేశంలో నే సుప్రీం కోర్టుకు ఈ విషయం పైన వాదన వినిపించడం కోసం జడ్జి నీ నియమించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి నాయకత్వం అని ఆయన అన్నారు.కేంద్రం.లో నరేంద్ర మోడీ మాదిగలకు న్యాయం చేస్తారని 10 ఏళ్లుగా ఏదురు చేస్తున్న ప్పటికీ నిమ్మకు నీరు యెత్తినట్టు వ్యవహరించడం వల్ల పార్లమెంటు లో మాదిగలకు న్యాయం జరగదని భావించి కోర్టు మెట్లెక్కి తే ఈరోజు ఈ జడ్జిమెంట్ వచ్చిదన్నారు. అంతేకాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తుందన్నారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయాన్ని కింది స్థాయిలో ప్రతి ఒక్కరికీ బాధ్యతగా వివరించి బిజెపి మోడీ ప్రభుత్వం మాదిగలకు చేసిన అన్యాయం నీ వివరించాలి అన్నారు.అంతేకాకుండా రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 2021 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ లను అమలు చేయాలని ప్రభుత్వానికి వివరిస్తాం అని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి. ధన్యవాద సభ ఏర్పాటు చేసి మాదిగల సత్తాను చాటుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్, మోత్కుపల్లి నరసింహ , శాసన సభ్యులు వేముల వీరేశం ,కాలే యాదయ్య ,కవ్వంపల్లి సత్యనారాయణ, అద్దూరి లక్ష్మణ్, ఉస్మానియా ప్రొఫెసర్ ఖాసిం,మరియు యితర మేధావులు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోలకు మరో సారి మోసం : బీఆర్ఎస్వీ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

తక్షణమే జాబ్ క్యాలెండర్ ను రద్దు చేసి పోస్ట్ ల సంఖ్య ను స్పష్టంగా తెలపాలని టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబు కాలండర్ పై శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ నిరుద్యోగులకు దగా, దోకా అన్నార నిన్న అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ప్రభుత్వం అందులో ఎన్ని పోస్టులు ఉన్నాయో చెప్పకపోవడం ఈ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుంద న్నారు.ఎన్నికల సమయంలో అశోక్ నగర్ కి వచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నిరుద్యోగులను రెచ్చగొట్టి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరాని 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తం అని చెప్పి మాట చెప్పారన్నారు.ఉద్యోగాల పేరిట తెలంగాణ యువతను మోసం చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ కి మొదటి క్యాబినెట్ లో చట్టబద్ధత కల్పిస్తాం అని చెప్పి విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేశారన్నారు. వాళ్ళు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో పెట్టిన క్యాలెండర్నే ఈ రోజు అసెంబ్లీలో ప్రకటించడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేశారు తక్షణమే నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగులు నాయకులు గోపాల్, మాధవ్, రాజశేఖర్, రహమత్, పర్శరాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ డీడీకి ఘన సన్మానం

నవతెలంగాణ - ధరూర్

జోగులమ్మ గద్వాల జిల్లా ఆగస్టు 3 సందర్భంగా వారు మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాల . బీసీ కులాల అధికారిని శ్వేతా ప్రియదర్శిని జిల్లాలో అనేక సేవలు అందించారు.హాస్టల్ సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి తనదైన ముద్ర వేశారు. అనేక ఒత్తిడిలకు ఒడిదుడుకులకు తట్టుకొని ఎస్సీ బీసీ హాస్టల్ ను తనదైన శైలిలో హాస్టల్లో విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి బాధలను విని వారు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను పరిష్కరించారన్నారు. .అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్య నిధినుండి మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి నుండి జిల్లాలో ఎంతో మంది విద్యార్థు లను పై చదువుల కొరకు విదేశాలకు తనదైన ప్రోత్సాహం అందించే విద్య పట్ల ఆమెకున్న మక్కువను చాటుకున్నారు,జిల్లా నుండి ఎంతో మంది విద్యార్థి, విద్యార్థినిలనీ అమెరి కా, లండన్, ఆస్ట్రేలియా తదితరుల దేశాలకు వెళ్లి పై చదువులు చదువుకోవడానికి కృషి చేశారని అన్నారు. బదిలీల్లో భాగంగా దామోదరం సంజీవయ్య భవన్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల స్కూళ్లకు డిప్యూటీ సెక్రటరీగా పదోన్నతి పొందినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం



నవతెలంగాణ - అలంపూర్

తల్లిపాల వారోత్సవంలో భాగంగా మూడవరోజు అలంపూర్ పట్టణంలోని రెండువ అంగన్వాడీ కేంద్రం నందు శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని, బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలలు నిండిన బిడ్డలకు అదనపు ఆహారంగా ఇంట్లో ఉన్న ఆహారం తినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నరు.

జోగులాంబ గద్వాల :తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అన్నపాసన కార్యక్రమాన్ని గద్వాలలోని బీసీ కాలనీ సెక్టార్ లోని 20 వార్డు అంగన్వాడీ సెంటర్- 2 లో నిర్వహించామని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె.సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డకు కచ్చితంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని అన్నారు. 7వ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని, 2 సంవత్సరములు వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తెలుపుతూ 6 నెలలు నిండిన బిడ్డకు అన్నప్రాసన చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటేశ్వరి, అరుణ, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రఘునాథరెడ్డి, నరేష్ జిల్లా విమెన్ హబ్ కోఆర్డినేటర్ ఆర్డినేటర్ జోష్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.



వయనాడ్ వరద బాధితులకు అండగా ఉందాం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - ధరూర్

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యల వల్ల 300 మంది మరణించారని అక్కడి బాధితులకు ప్రజలు అండగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. కేరళ వరద బాధితుల అండగా శనివారం స్థానిక ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుంచి విరాళాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడ్ భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో కొండ చర్యలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా పేద ప్రజలు మరణించారని వందలాది మంది గాయపడ్డారని అన్నారు. ప్రాణ నష్టం తో పాటు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిందని నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రజా ప్రభుత్వం అనేక సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. దేశంలోనే అన్ని రంగాలలో కేరళ ప్రభుత్వాన్ని ఆగ్రగామిగా నిలిపిన అక్కడి సర్కారుకు ఇటువంటి విపత్తు సమయంలో అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుండి మొత్తం 4573 రూపాయలు వసూలు అయిందని, ఈ మొత్తాన్ని కేరళ ప్రజ ప్రభుత్వానికి పంపుతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దేవదాసు మేకల నరసింహులు, ప్రవీణ్,తిమ్మప్ప ఆంజనేయులు,రాజు తదితరులు పాల్గొన్నారు

తిమ్మప్ప స్వామికి డిఎస్పి ప్రత్యేక పూజ



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాలడీఎస్పీ సత్యనారాయణ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణాధికారి సత్య చంద్రారెడ్డి అర్చకులు ఘనంగా స్వాగతం పనికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, నాయక్ మధు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ భజన సప్తాహ కార్యక్రమాన్ని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అఖండ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శేషదాశ వంశస్తులు దీరేంద్ర దాస్, మధుసూదనాచారి, రమేష్, రవి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, వీరన్న, చంద్రశేఖర రావు, బాబురావు నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



నవతెలంగాణ - గట్టు

గట్టు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి అరిఫుద్దిన్ ఆధ్వర్యంలో గట్టు ఎంపీడీవో, ఎస్సైలను కలిసిన అనంతరం మండల పరిధిలోని బోయల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, బాల కార్మిక నిర్మూలన, బాల్యవివాహాలు, వెట్టి చాకిరి నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ఆట,పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకా రులు కేశవులు, ప్రసాద్, రమాదేవి, స్వామి, భూపతి, రాహుల్, కృష్ణ, హజ్రత్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి



నవతెలంగాణ-కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నాగర్ కర్నూల్, తెలకపల్లి, తాడూరు మండలాల ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ఫిజికల్ సైన్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపైన కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశని ఉద్దేశించి నాగర్ కర్నూల్ డీఈఓ డాక్టర్ ఎం గోవిందరాజులు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.నవంబర్లో జరగబోయే జాతీయ సాధన పరీక్షలో (నాస్) ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో 3వ,6వ 9వ తరగతుల విద్యార్థులలోని అభ్యసన సామర్థ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల తెలుగు, ఆంగ్ల, ఫిజికల్ సైన్స్, గణిత సామర్థ్యాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు.స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వర్తించారు. విద్యార్థుల సామ ర్థ్యాలను రానున్న నవంబర్ నాటికి మెరుగుపరచాలని సూచించారు.ఇటీవలే గజిటెడ్ హెడ్మాస్టర్లుగా పదోన్నతులు పొందిన రమేష్ ,భాస్కరరావు, సుఖ జీవన్ రెడ్డి లను సన్మానించారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు కేవలం ఫిజికల్ సైన్స్ బోధనల విధులను నిర్వర్తించేలా చూడాలని ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజ్, కృష్ణారెడ్డిలు డీఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, మూడు మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.